28న మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 11: పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో ఈనెల 28న కరీంనగర్‌లో పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ యెలిగేటి మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలి ఉపాధ్యాయ, ఉద్యోగుల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి 2024 పద్మరత్న పురస్కారాలను ప్రదానం చేస్తామని చెప్పారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు గూగుల్‌లోని ఫారమ్‌ను పూర్తిచేసి ఈనెల 22 వరకు ఆన్‌లైన్‌లో పంపించాలన్నారు. వివరాలకు 94922-04800, 9848113295, 9063287310 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- సీపీ అభిషేక్ మొహంతి
- నిమజ్జన కేంద్రాలు, ఊరేగింపు రూట్ల సందర్శన



అధికారులకు సూచనలు చేస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11: గణేష్ నిమజ్జనం రోజు సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీపీ అభిషేక్ మొహంతి అధికారులకు సూచించారు. కరీంనగర్‌లోని గణేష్ నిమజ్జన కేంద్రాలైన చింతకుంట కెనాల్, కొత్తపల్లి చెరువులను సీపీ సందర్శించారు. నిమజ్జనంరోజు గణేష్ విగ్రహాల ఊరేగింపు నిర్వహించే రూట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సీపీ పలు సూచనలు చేశారు. గీతాభవన్ చౌరస్తా, రాంనగర్, పద్మనగర్ మీదుగా చింతకుంట, కోర్టు, ఎస్సారార్ కళాశాల, రేకుర్తి మీదుగా కొత్తపల్లి చెరువు వరకు రూట్‌లను సీపీ పరిశీలించారు. హిందూపూర్ కాలనీ వినాయక మండపం, గాంధీ రోడ్, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, పాత శివాలయం, నంబర్ వన్ వినాయక మండపం, కమాన్ చౌరస్తాలో పర్యటించారు. ఈ సందర్భంగానిమజ్జనం రోజున తీసుకునే చర్యలు, విధుల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఇతర శాఖల సహకారంతో నిమజ్జన కేంద్రాల వద్ద చేసే ఏర్పాట్లు, బందోబస్తు గురించి ఆయా డివిజన్ల ఏసీపీలతో చర్చించారు. కార్యక్రమంలో ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, వెంకటరమణ, సీఐలు సృజన్‌రెడ్డి, శ్రీనివాస్, సరిలాల్, విజయ్‌కుమార్, జాన్‌రెడ్డి, ప్రదీప్ కుమార్, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి పాల్గొన్నారు.

- మానకొండూర్: మానకొండూర్ పెద్ద చెరువులో జరిగే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను సీపీ అభిషేక్ మొహంతి బుధవారం పరిశీలించారు. చెరువు కట్టపై క్రేన్ల ఏర్పాటు, చెరువులో గజ ఈతగాళ్లు, పోలీసు సిబ్బందితో పాటు ట్రాఫిక్ డైవర్షన్‌పై అధికారులతో చర్చించారు. వరంగల్ నుంచి కరీంనగర్‌కు వచ్చే వాహనాలను మండల కేంద్రంలోని పల్లెమీద బస్టాండ్ నుంచి ముంజంపల్లి, పోరండ్ల, తిమ్మాపూర్, ఎల్ఎండీ, అల్గునూర్ మీదుగా తరలిస్తారు. కరీంనగర్ నుంచి వరంగల్‌కు అల్గునూర్, మానకొండూర్ మీదుగా నేరుగా వాహనాలు వెళతాయని తెలిపారు. ఆయన వెంట మానకొండూర్ ఇన్‌చార్జి సీఐ కె స్వామి ఉన్నారు.

కబ్జాకు గురవుతున్న గంగోని కుంట

పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు



హుజూరాబాద్, సెప్టెంబరు 11: పట్టణ నడిబొడ్డున ఉన్న గంగోని కుంట కబ్జాకు గురవుతోంది. పర్యవేక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో కుంట ఆనవాళ్లు కోల్పోతోంది. ఈ కుంటపై రైతులు, మత్స్యకార్మికులు బతికేవారు. కాలక్రమేణా కుంట పరిసర ప్రాంతంలోని భూముల ధరలకు రెక్కలచ్చాయి. ఇదే అదునుగా భావించిన కొంత మంది కుంటలో మెల్లమెల్లగా మట్టిని పోస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారు. సర్వే నంబర్ 2477లో గంగోని కుంట 12 ఎకరాల 16గుంటల భూమి ఉండేది. దీని కింద వంద ఎకరాల వరకు ఆయకట్టు ఉండేది. ఇప్పుడు గంగోనికుంట అందులో సగం మాత్రమే మిగిలి ఉంది. మిగితా భూమిని అక్రమార్కులు కబ్జాలు చేశారు. వేరే సర్వే నంబర్లు వేసి గంగోని కుంట భూమిలో పలువురు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. దీనికి మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతంలో కొలిపాక సమ్మయ్య అనే వ్యక్తి కలెక్టర్‌కు కూడా గంగోని కుంట కబ్జాకు గురవుతుందని అనేక ఫిర్యాదు చేశారు. అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ కుంట చుట్టూ ప్రస్తుతం ఇళ్లను నిర్మించుకుంటున్నారు. హుజూరాబాద్‌లోని మోడల్ చెరువు, బట్టోనికుంట, చంద్రోనికుంట, తూములు, మత్తళ్లను సైతం కబ్జాలు చేశారు. చెరువు, కుంటలు కబ్జాలు చేయడంలో పట్టణంలోని పలు కాలనీల్లోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు, కుంటల్లో ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



హుజూరాబాద్‌లోని గంగోని కుంటలో గుర్తు తెలియని వ్యక్తులు పోసిన మట్టి

అధికారులు చర్యలు తీసుకోవాలి

- కొలిపాక సమ్మయ్య, ముదిరాజ్ నాయకుడు, హుజూరాబాద్



హుజూరాబాద్ పట్టణంలోని గంగోని కుంట భూమి కబ్జాకు గురైంది. కొంత మంది వ్యక్తులు పక్క సర్వే నంబర్లు వేసి గంగోని కుంటను మట్టితో పూడ్చి ఇళ్లు నిర్మిస్తున్నారు. మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. 12ఎకరాల 16గుంటలు ఉన్న గంగోని కుంట ప్రస్తుతం ఐదెకరాలే మిగిలింది. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి.

అమరుల సేవలు మరువలేనివి



అమరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న డీఎఫ్‌వో బాలమణి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11: అటవీ ప్రాంతాన్ని, సంపదను రక్షించే క్రమంలో అమరులైన అధికారుల సేవలు మరువలేనివని జిల్లా అటవీ శాఖ అధికారి సీహెచ్ బాలమణి అన్నారు. జాతీయ అటవీశాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా అటవీశాఖ అధికారులు, సిబ్బంది అటవీశాఖ కార్యాలయం నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎఫ్‌వో బాలమణి మాట్లాడుతూ విధినిర్వహణలో అటవీశాఖ ఉద్యోగులు చూపించిన ధైర్య సాహసాలు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. అటవీశాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరిస్తూ అటవీ సంపదను రక్షించాలన్నారు. అటవీ జంతువులు, స్మగ్లర్లు, ఇతరులతో సవాళ్లు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో విధులు నిర్వహిస్తున్నార్కన్నారు. విధి నిర్వహణలో అమరులైన జిల్లాకు చెందిన బెల్లందుల నరహరి, లక్ష్మీనారాయణ, పద్మరావు, ఖమ్మంకు చెందిన శ్రీనివాసరావుకు నివాళులర్పించారు. అమరవీరులైన చల్లందుల నరహరి భార్య పుష్పలత, లక్ష్మీనారాయణ భార్య సరోజనను సన్మానించారు. అనంతరం రేకుర్తిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ కలాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు రోషిణీ, చాహబ్, జి కీర్తనకు బహుమతులు అందజేశారు. అనంతరం అటవీశాఖ కార్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ అజయ కుమార్, అటవీశాఖ అధికారులు ఎండీ షైకత్ హుస్సేన్, వేణుగోపాల్, నర్సింహారావు, మంకమ్మతోట లయన్స్‌క్లబ్ సభ్యులు లక్ష్మయ్య, విద్యాసాగర్, రవీందర్, రాజు, విశ్వనాథం, శేఖర్ పాల్గొన్నారు.

అసంపూర్తిగా రోడ్లు, డ్రైనేజీలు

- ఇబ్బందుల్లో నగరవాసులు
- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 11: నగరంలోని అనేక చోట్ల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల కోసం పాత రోడ్లను తవ్వి వదిలి వేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల డ్రైనేజీలను నిర్మించి రోడ్లను వదిలి వేశారు. మరికొన్ని చోట్ల పాత రోడ్లను, ఇళ్ల ముందు ఉన్న డ్రైనేజీలను, నల్లాపైపులైన్లను తవ్వి రోడ్లపై ఒకటి రెండు లేయర్లతో కంకర, డస్ట్ పోసి వదిలిపెట్టారు.. ఇంకొన్ని చోట్ల కొద్ది దూరం వరకు రోడ్డు, డ్రైనేజీ నిర్మించి వదిలి పెట్టారు. దీంతో రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఇలా అసంపూర్తిగా వదిలిపెట్టిన పనులతో నగర ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలా రోడ్లను తవ్వి వదిలి వేసి దాదాపు పది నెలలు దాటుతున్నా వాటికి పరిష్కారం చూపలేదు. సీఎం హామీ పనులు 60శాతం పూర్తయ్యాయి. బిల్లులు చెల్లిస్తేనే పనులు పూర్తి చేస్తామంటూ కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. పనులు పూర్తయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లను విడుదల చేయాలని మేయర్ ప్రభుత్వాన్ని కోరారు. మూడు నెలల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ నగరపాలక సంస్థ అధికారులతో నగర అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్పొరేటర్లు, అధికారులు అసంపూర్తి పనులకు కారణాలను వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు విడుదల కాలేదు.



10వ డివిజన్ పరిధిలోని తిరుమల్‌నగర్‌లోని అసంపూర్తి రోడ్డు

వినాయక నిమజ్జనం సందర్భంగా వాహనాలు వెళ్లేదెలా?

ఈ రోడ్ల నుంచి వినాయక విగ్రహాలను ఎలా నిమజ్జనానికి తీసుకువెళతామని ఆయా ప్రాంతాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కట్టరాంపూర్, తిరుమల్‌నగర్, విద్యానగర్, అశోక్‌నగర్, ముకరంపుర ఇలా అనేక చోట్ల అసంపూర్తి రోడ్లు, శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల డివిజన్లలోని గతుకులు, గుంతల రోడ్ల నుంచి ఎలా వినాయకులను నిమజ్జనం చేయాలో తెలియడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నామమాత్రంగా మరమ్మతులు

ప్రతి ఏడాది వినాయక నిమజ్జనోత్సవాల సందర్భంగా రోడ్ల మరమ్మతులకు డస్ట్, మొరం వేసే పనుల టెండర్లను ముందస్తుగా నిర్వహించకుండా జాప్యం చేస్తున్నారు. వినాయక చవితి తర్వాత టెండర్లను నిర్వహించి నిమజ్జనోత్సవానికి ఒకటిరెండు రోజుల ముందు వర్క్ ఆర్డర్లు ఇస్తున్నారు. వారు నామమాత్రంగా పనులు చేస్తుండడంతో లక్షలాది రూపాయలు మట్టిలో కలుస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. గత ఏడాది వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన టెండర్లకు సంబంధించిన బిల్లులను ఇప్పటికీ ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు ఈసారి టెండర్లను బహిష్కరిస్తామన్నారు. పాత బిల్లులను చెల్లిస్తామని, పనులు చేయాలంటూ అధికారులు ఒత్తిడి చేయడంతో టెండర్లలో పాల్గొన్నారు. ఇంకా పనులు ప్రారంభించలేదు. ఈయేడు కూడా గతంలో మాదిరిగా పైపైన పనులు చేతులు దులుపుకుంటారనే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని, పనులు సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

> 10వ డివిజన్ పరిధిలోని తిరుమల్‌నగర్ ఆటోస్టాండ్ రోడ్డును తవ్వి డ్రైనేజీ నిర్మించి, రోడ్డును వదిలిపెట్టారు. రోడ్డు మధ్య భారీ గుంత ఏర్పడగా వాహనదారులు, ప్రజలు ప్రమాదాల బారినపడుతున్నారు. ఇటీవల రోడ్డుపై ఏర్పడ్డ గుంతలో కొంత డస్ట్ పోశారే కానీ చదను చేయకుండా వదిలి పెట్టడంతో వాహనాలు గుంతల్లో పడిపోతాయని ఆందోళనకు గురవుతున్నారు.

> 56వ డివిజన్ భాగ్యనగర్ రోడ్డు నంబర్ 3ఏ/1లో రోడ్డు, డ్రైనేజీ కోసం పాత రోడ్డు, డ్రైనేజీని కూల్చివేయడంతో నల్లా కనెక్షన్లు పోయాయి. డ్రైనేజీ నిర్మించి రోడ్లు వేయలేదు. నల్లా కనెక్షన్లను పునరుద్ధరించకపోవడంతో నెలల తరబడి నీరు లేక ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల మరమ్మతులకు నగరపాలక సంస్థ 50 లక్షల రూపాయలతో టెండర్లను నిర్వహించినప్పటికీ ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు.

'లక్ష'ణంగా వదిలేశారు

- జిల్లా ఆసుపత్రిలో నిరుపయోగంగా పేయింగ్ రూమ్‌లు
- పట్టించుకోని అధికారులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 11: జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు సాధారణ అద్దెతో గదు లను కేటాయించాలనే ఉద్దేశంతో లక్షలు వెచ్చించి పేయింగ్ రూమ్‌లు నిర్మించారు. వాటిని అందుబాటులోకి తీసుకురాక పోవడంతో నిరుపయోగంగా మారాయి. జిల్లా ఆసుపత్రికి ప్రతి రోజు పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. పేయింగ్ రూమ్‌లు అందుబాటులోకి తేకపోవడంతో రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. రూములు నిరుపయోగంగా ఉండడం వల్ల ఆసుపత్రి ఆదాయాన్ని కోల్పోతుంది. పేయింగ్ రూములలో పేషంట్‌తోపాటు ఒక అటెండర్ ఉండేం దుకు సదుపాయాలు ఉన్నాయి. ఆ రూములలో ఉన్న పేషంట్ల కోసం సిబ్బంది కూడా ఉండేవారు. కరోనా సమయంలో ఆ రూములను ఇతర వార్డులుగా ఉపయోగించారు. కరో నా ప్రభావం తగ్గిన తర్వాత వాటిని అందు బాటులోకి తీసుకురాకుండా నిరుపయో గంగా ఉంచారు. పేయింగ్ రూమ్ లను ఆపరే షన్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలతో బాధప డుతూ చికిత్స పొందుతున్న వారు, కొంతమేర ఆరోగ్యం మెరుగుపడిన వారు వినియోగించుకునే వారు. అందుకు రోజుకు 300 రూపాయలను చెల్లించే వారు ఈ డబ్బులను ఆసుపత్రి అభివృద్ధి కోసం వినియోగించేవారు.



తాళం వేసి ఉన్న పేయింగ్ రూం

ఆసుపత్రి ఆదాయానికి గండి...

జిల్లా ఆసుపత్రిలో పది పేయింగ్ రూములు ఉన్నాయి. మూడేళ్లుగా పేయింగ్ రూములను అందుబాటులోకి తీసుకురాకపోడంతో లక్షల ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది. అధికారులు కూడా వాటిపైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఆ వార్డు చెత్త చెదారంతో నిండిపోయింది. ఇప్పటికైన అధికారులు పేయింగ్ రూములపై దృష్టి సారించి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకొస్తాం

- డాక్టర్ వీరారెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్



పేయింగ్ రూములలో మరమ్మతులు చేయించాల్సి ఉంది. గతంలో పేషంట్లకు ఇస్తే కొంత ఇబ్బంది పడ్డారు. వాటిని సరిచేసి త్వరలో అందు బాటులోకి తీసుకువస్తాం..

కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

భగత్‌నగర్, సెప్టెంబరు 11: కమ్యూనిసుల్ట పార్టీ పోరాట ఫలితం గానే హైదరాబాద్ సంస్థానానికి స్వాతం త్ర్యం వచ్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. బుధవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యునిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగానే నాటి హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ ఆధ్వర్యంలో 11 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. నిజాం రజాకార్ వ్యవస్థను అంతమొందించడానికి హైదరాబాద్ రాష్ట్ర మొట్ట మొదటి కార్యదర్శి బద్దం ఎల్లారెడ్డి నేతృత్వంలో 1947 సెప్టెంబరు 11న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పేదలకుపంచిన చరిత్ర కమ్యునిస్టు పార్టీదన్నారు. జిల్లా వ్యాప్తంగా సాయుధ పోరాటంలో అసువులు బాసిన వారికి నివాళులర్పిస్తూ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. వారోత్సవాల్లో భాగంగా నగరంలోని గీతాభవన్ చౌరస్తా నుంచి కోతిరాంపూర్‌లోని బద్దం ఎల్లారెడ్డి విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి కరీంనగర్ మొట్టమొదటి పార్లమెంట్ సభ్యుడు బద్దం ఎల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్‌కుమార్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కసిరెడ్డి మణికంఠరెడ్డి, కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, నలువాల సదానందం, పైడిపల్లిరాజు, బూడిద సదాశివ, సాయవేని రాజమల్లు పాల్గొన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 21-09-2024 వేలం చిరునామా: శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసు, గంగా రెడ్డి రోడ్, 2వ అంతస్తు,వెంకటేశ్వర టాకీస్ ఎదురుగా మంచిర్యాల.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
SIKZNPJ2403020001	GEETHA HALDAR	GDVRKPJ2312230001	BASSARI PUJITHA
LXMNRPJ2403090010	MAHENDER MOKIRALA	MNTHNPJ2403260005	KALAVENA PAVAN
LXMNRPJ2403210008	PRADEEP CHALLAM	GPDLYPJ2403270005	GOUSE PASHA MOHAMMAD
LXMNRPJ2403210006	VANUKURI RAJASHEKAR REDDY	SIKZNPJ2403270003	ARJUN ARIKILLA
LXMNRPJ2403210005	BOYIRI NARAYANA	MNTHNPJ2403290002	RAMESH MEDARI
LXMNRPJ2403210003	PRAVEEN KUMAR KAMPELLY	GPDLYPJ2403310005	VENKATESHAM ELLAGONDA
GPDLYPJ2403210018	SUNITHA JAKKULA	SIKZNPJ2403300006	KHAMRUN
		SIKZNPJ2312310003	DEVENDRANATH SARKAR

వేలం తేది: 23-09-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1,ఎల్ ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
JAGTIPJ2403020001	PARVEEN	KORTLPJ2312210001	MADHURI MADHURI
JAGTIPJ2403040003	VENKATAVVA MYAKALA	MTPL1PJ2403220002	SIRENAPALLY SATHWIKA
KNMG3PJ2403150002	JILLELA SAMPATH	JAGTIPJ2312260005	RAFFEQ KURESHI
MTPL1PJ2403150004	PODETI RAMU	JAGTIPJ2403290002	SRIDHAR
JAGTIPJ2403150002	EDHULA NARSAIAH	MTPL1PJ2404020004	MOHAMMAD SURIFA
KORTLPJ2403150003	SRINIVAS RAO RACHAMADUGU	KMNG2PJ2403040008	RAM PRASAD ARAPELLI
JAGTIPJ2403160003	SUJATHA THOKALA	KMNG2PJ2403190004	Sampath Kunaboina
MTPL1PJ2403160002	PURRY LAXMAN	KMNG2PJ2403190008	SRINIVAS KADARLA
MTPL1PJ2403180013	PODETI RAMU	TJAGTPJ2403220001	RAMESH VEEPURI
MTPL1PJ2403180011	PALEPU GANESH	KMNG2PJ2403290006	SRINIVAS KADARLA
JAGTIPJ2312190004	PRAMILA	KMNG2PJ2403290007	SRINIVAS KADARLA
JAGTIPJ2403200002	VIJAY	KMNG2PJ2403290008	SRINIVAS KADARLA

వేలం. తేది: 25-09-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.1-8-588,3 వఅంతస్తు,వైష్ణవి హీరో హోండా షోరూమ్ పైన, నక్కలగుట్ట, హన్మకొండ.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
JMKNTPJ2403150002	LINGAMPALLI SAROJANA	HUZRDPJ2403180005	ANAPURAM ESMAIL
		HUZRDPJ2403230004	BONAGIRI SATHISH

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎం.అశోక్ కుమార్ ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.09.2024 సం/- అధీకృత అధికారి

స్థలం: కరీంనగర్/నిజామాబాద్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, AKULA GOUTHAMI, D/O. NARAYANA. HAVE CHANGED MY NAME AS "OLLALA LAYA SRI ", W/O. RAJU, R/O. H.NO. 2-36, BHEEMARAM, JAGITYAL, PIN.505453.

AJK-15899

CHANGE OF NAME

★ I, ALLOORI BHOOPATHI, S/O. ALLOORI RAJAIAH, R/O. H.NO. 1-64/4, SHABASHPALLY, BOINPALLY, RAJANNA SIRICILLA. HAVE CHANGED MY NAME AS "AALURI BUPATHI REDDY ", S/O. RAJAIAH.

AJK-15899

CHANGE OF NAME

★ I, KAVVAMPALLY LINGAIAH, S/O. KAVVAMPALLY YELLAIAH, R/O. H.NO.1-84, DESAIPET, CHOPPADANDI, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS "KAMPELLI LINGAIAH", S/O. KAMPELLI YELLAIAH.

AJK-15899

CHANGE OF NAME

★ I, VALLALA SURESH, S/O. VALLALA VENKATA SWAMY, R/O.2-7-83, NEW AMBEDKAR CHOWK, JAMMIKUNTA, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " VOLLALA SURESH " S/O. "VOLLALA VENKATASWAMY."

AJK-15899

CHANGE OF NAME

★ I, SHABIR KHAN MUNEER KHAN S/O. MUNEER KHAN, R/O. H.NO: 9-4-656/A, SAPTHAGIRI COLONY, KARIMNAGAR, HAVE CHANGED MY NAME AS "SHABIR MUNEER KHAN S/O. " MUNEER KHAN".

AJK-15900

WANTED

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను / పేషెంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 25K. క్వాలిఫికేషన్ : ఏదీ డిగ్రీ. ఫోన్ : 8977547749

AJH-002651

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 99854 10640

జగిత్యాల :- సెల్ : 99854 11262

మెట్‌పల్లి :- సెల్ : 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

డిగ్రీ విద్యార్థులకు ఆర్బీఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

కొడిమ్యాల, సెప్టెంబరు 11: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలను ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ తెలిపారు. మండలంలోని పూడూర్‌లో బుధవారం ఎఫ్ఎల్సీ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ స్థాపించి 90 సంవత్సరాల్లో అడుగు పెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. క్విజ్ పోటీలు జిల్లాస్థాయిలో ఆన్‌లైన్‌లో ఉంటాయన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తారన్నారు. విజేతలైనవారు లక్ష రూపాయల నుంచి 10 లక్షల రూపాయల వరకు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఒక కళాశాల నుంచి ఎంత మంది విద్యార్థులైనా పాల్గొనటానికి అవకాశం ఉందన్నారు. ఒక బృందంలో ఇద్దరు సభ్యులు ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 17లోగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఆర్బీఐ 90క్విజ్.ఇన్‌వెబ్‌సైట్ లాగిన్ అయి నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న మధుసూదన్

మిస్సింగ్ కేసు నమోదు

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 11: సిరిసిల్ల పట్టణంలోని గణేశ్ నగర్‌కు చెందిన చాట్ల సుశాంక్ అనే ఇంటర్ విద్యార్థి అదృశ్యమైనట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. మంగళవారం ఎవరికీ చెప్పకుండా ఇంట్లోనుంచి వెళ్లిపోయాడని తల్లి రచన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.


● సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన కోడం గంగాధర్ (53) అనే బీడీ టేకేదారు అదృశ్యమైనట్లు తెలిపారు. ఈ నెల 1వ తేదీన ఇంటి నుంచి వెళ్లిన గంగాధర్ తిరిగి రాలేదని అతడి కుమారుడు ప్రేమ్‌సాగర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఎస్‌యూ డిగ్రీ రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల


గణేశ్‌నగర్, సెప్టెంబరు 11: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఏప్రిల్, జూన్-2024లో నిర్వహించిన డిగ్రీ (సీబీసీఎస్, రెగ్యులర్ బ్యాక్‌లాగ్)2, 4, 6వ సెమిస్టర్ రీవాల్యుయేషన్ పరీక్షల ఫలితాలను బుధవారం శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగప్రసాద్ విడుదల చేశారు. ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గంజాయి మొక్క సాగుపై కేసు

గంగాధర, సెప్టెంబరు 11: గంగాధర మండలం వెంకంపల్లి పరిధిలో బుధవారం గంజాయి మొక్కను గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని ఫౌల్ట్రీ ఫాం షెడ్డులో పనిచేస్తున్న ఇతర రాష్ట్ర కూలీలు గత కొద్ది కాలంగా గంజాయి మొక్కను సాగు చేస్తున్నారు. పక్కా సమాచారం మేరకు ఫౌల్ట్రీలో తనిఖీలు నిర్వహించగా గంజాయి చెట్టును గుర్తించినట్లు తెలిపారు. వ్యవసాధికారులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ నెల 20న బ్రహ్మాండమైన విడుదల



RELEASING BY SAHASRA ENTERTAINMENTS +91 92 999 99 549

నేడే బ్రహ్మాండమైన విడుదల


విమల్ 70 - బాలానగర్ 8.30,11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ | జగదాంబ 70 - ఘట్‌కేసర్ | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
తారకరామ 70 - కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ | రామకృష్ణ 35 - అబిడ్స్ | ఇంద్ర వెంకటరమణ - కాచిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP


రేపే బ్రహ్మాండమైన విడుదల


దేవి 70- ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SRI VIJAYA FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



విమల్ 70 - బాలానగర్ 8.30,11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి


సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం

సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రేపే బ్రహ్మాండమైన విడుదల


సప్తగిరి 70- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | రామకృష్ణ 70 ఎంఎం - అబిడ్స్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

మీడియా పేరుతో అక్రమాలు

● మహిళ అరెస్ట్

వేములవాడ, సెప్టెంబర్ 11: మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వేములవాడ మండలంలోని చింతల్‌ఠాణా గ్రామానికి చెందిన చొక్కారావు వనజ అనే మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని వేములవాడ ఏఎస్‌పి శేషాద్రినిరెడ్డి తెలిపారు. అరెస్టుకు సంబంధించిన వివరాలను బుధవారం వివరించారు. వనజ కొంతకాలంగా తాను ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నానని గ్రామాల్లోని యువతకు మోసపూరితమైన మాటలు చెప్పి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని చెప్పారు. మీడియాలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తానని, అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించడమే కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ప్లాట్లు, ప్రభుత్వ అసైన్డ్ భూములను కూడా ఇప్పిస్తానని మోసాలకు పాల్పడుతుందని చెప్పారు. ఇందులో భాగంగానే 2019 సంవత్సరంలో చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన చంద్రయ్య అనే వ్యక్తి నుంచి 16 లక్షల రూపాయలు, రామన్నపేటకు చెందిన రైతు ఆరుట్ల ఆది మల్లయ్యకు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని తంగళ్లపల్లి మండలం ఆరంపల్లి వద్ద ఇప్పిస్తానని నమ్మించి పది లక్షల రూపాయలను తీసుకొని మోసానికి పాల్పడింది. మోసాలకు పాల్పడుతున్న వనజకు సహకరించిన మల్యాల గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాస్, వనజలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

ఏటా తప్పని ప్రయాణ తిప్పలు

● జవారిపేటలో వర్షాకాలం ఇబ్బందులు ● హామీలకే పరిమితమైన వంతెన నిర్మాణం

ఇల్లంతకుంట సెప్టెంబరు 11: భారీవర్షం కురిసిందంటే తాత్కాలిక రోడ్డు తెగిపోవడంతో ఇబ్బంది పడటం జవారిపేట గ్రామవాసులకు సర్వసాధారణంగా మారిపోయింది. జవారిపేట, నర్సక్కపేట గ్రామాలలోని బిక్కవాగుపై ఉన్న లోలెవల్ వంతెన నాలుగు సంవత్సరాల క్రితం కురిసిన భారీవర్షాలతో కొట్టుకుపోయింది. కొట్టుకుపోయిన వంతెన ప్రాంతంలో పైపులు వేసి తాత్కాలిక రోడ్డు వేశారు. ప్రతి సంవత్సరం వర్షాలకు తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోతోంది. దీనితో గ్రామానికి ఆర్టీసీ బస్సులు నిలిచిపోతాయి. అనేక మంది విద్యార్థులు, వ్యాపారస్థులు ప్రతి రోజు నర్సక్కపేట గ్రామం వరకు నడిచివచ్చి బస్సులు ఎక్కి కరీంనగర్ వెలుతుంటారు. గత సంవత్సరం వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని శిలాఫలకం వేశారు. పనులు మాత్రం ప్రారంభం కాలేదు. శిలాఫలకం మాత్రం ధ్వంసం అయింది. దీనిపై ఏఈ కిరణ్‌ను వివరణ కోరగా లోలెవల్ వంతెన స్థానంలో హైలెవల్ వంతెన కావాలని కోరడంతో ఆలస్యం జరిగిందన్నారు.



తెగిపోయిన జవారిపేట, నర్సక్కపేట గ్రామాల మధ్యలోని రోడ్డు

హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలి

● ఎ కిరణ్, జవారిపేట



జవారిపేట, నర్సక్కపేట గ్రామాల మధ్యలోని బిక్కవాగుపై హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలి. ఇక్కడ వాగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ప్రతి సంవత్సరం వర్షాలకు కొట్టుకుపోవడం సాధారణంగా మారింది. గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధుల దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లాం.

మంత్రి దృష్టికి తీసుకెళ్లాం..

- డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్యే



గత ప్రభుత్వ వైఫల్యం వల్లనే జవారిపేట గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. శిలాఫలకం వేసిన వారు పనులు ఎందుకు ప్రారంభించలేదు. ప్రస్తుతం హైలెవల్ వంతెన నిర్మాణం కోసం ఎస్టిమేషన్లు వేసి రాష్ట్రమంత్రి దృష్టికి తీసుకపోయాం. త్వరలోనే నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభిస్తాం.

పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురికి జైలు

వేములవాడ, సెప్టెంబర్ 11: పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురు వ్యక్తులకు వేములవాడ న్యాయస్థానం జైలు శిక్ష విధించిందని పట్టణ సీఐ వీరప్రసాద్ బుధవారం తెలిపారు. 2016 సంవత్సరంలో జాతర గ్రౌండ్ వద్ద విధులు నిర్వహిస్తున్న శ్రీకర్ అనే కానిస్టేబుల్ ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణిస్తుండడం గమనించి వారిని ఆపి తనిఖీ చేయడానికి ప్రయత్నించగా ర్యాష్ డ్రైవింగ్‌తో పాటు కానిస్టేబుల్‌పై దాడి చేసి గాయపరిచిన ఎండి రహీముద్దీన్, కూసం మధు, సంటి మహేశ్ అనే వ్యక్తులపై కేసు నమోదు అయిందని తెలిపారు. దీనిపై న్యాయస్థానంలో విచారణ జరిపిన న్యాయమూర్తి జ్యోతిర్మయి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానాతో పాటు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారని సీఐ తెలిపారు.

బాకీ చెల్లించలేదని రైతుపై దాడి

ముత్తారం, సెప్టెంబరు 11: బాకీ తీర్చలేదని రైతుపై ఫర్టిలైజర్ షాపు యజమాని బుధవారం దాడి చేసి గాయపరిచాడు. మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నిమ్మతి శ్రీనివాస్ అనే రైతు అదే గ్రామానికి చెందిన పరికిపండ్ల విద్యాసాగర్‌కు చెందిన ఫర్టిలైజర్ షాప్‌లో పత్తి, వరి పొలానికి ఎరువులు కొనుగోలు చేశాడు. ఇందుకు సుమారు 20వేల రూపాయలు బాకీ ఉన్నాడు. బాకీ చెల్లింపులో జాప్యం చేస్తున్నావంటూ రైతు శ్రీనివాస్‌పై మండల కేంద్రంలోని కాసర్లగడ్డ వద్ద షాపు యజమాని విద్యాసాగర్ కర్రతో తల, చేతులపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి ఆత్మహత్య

సుల్తానాబాద్, సెప్టెంబరు 11 : సుల్తానాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కల్వల సుదర్శన్(57) అనే వ్యక్తి పదిరోజుల క్రితం అదృశ్యమయ్యాడు. దీనిపై అతడి భార్య పోలీసులకు సమాచారం అందించింది. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి చెందిన క్వార్టర్‌లో సుదర్శన్ ఆత్మహత్య చేసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు మండల పరిషత్ క్వార్టర్ల వద్దకు బుధవారం రాత్రి చేరుకొని చూడగా ఆత్మహత్యకు పాల్పడింది సుదర్శన్ అని గుర్తించారు. పదిరోజుల క్రితమే ఇంటినుంచి వెళ్లిపోయిన సుదర్శన్ అదేరోజు మండల పరిషత్ క్వార్టర్ల వెనుకభాగంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే బుధవారం రాత్రి ఆ ప్రాంతంలో దుర్వాసన రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

14న కరీంనగర్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం

● బ్యాంకు అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు11: నగరంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో ఈ నెల 14న ఉదయం 11గంటలకు ది కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు బ్యాంకు అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం బ్యాంకులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు సర్వసభ్య సమావేశానికి సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. గత పాలకవర్గం సర్వసభ్య సమావేశాన్ని నామమాత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారని, ఇప్పుడు ఆ విధానానికి స్వస్తిపలికి సభ్యుల, ఖాతాదారుల సాధక బాధకాలను తెలుసుకొని అందరి సమక్షంలో నిర్ణయాలను ఈ సమావేశాల్లో తీసుకుంటామని చెప్పారు. కరీంనగర్ సహకార బ్యాంకుకు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్‌తో పాటు జగిత్యాలలో బ్రాంచి ఉందన్నారు. త్వరలోనే గంగాధర ఎక్స్‌రోడ్‌లో నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సమయం తీసుకొని ఆయన చేతుల మీదుగా నూతన బ్రాంచ్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో సభ్యులు మడుపు మోహన్, ముక్క భాస్కర్, విద్యా సాగర్, లక్ష్మన్‌రాజు, సందీప్, రవీందర్‌రెడ్డి, బ్యాంకు సీఈవో నునుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అర్బన్ బ్యాంకు అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి

కొండగట్టులో బాలుడి కిడ్నాప్ యత్నం

● మహిళను పట్టుకున్న స్థానికులు

మల్యాల, సెప్టెంబరు 11: దిగువ కొండగట్టులో బాలుడి అపహరణకు ఓ మహిళ యత్నించింది. దీంతో గమనించిన స్థానికులు మహిళను పట్టుకుని మల్యాల పోలీసులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. దిగువ కొండగట్టులో నివాసముంటున్న తులసీ-సాయిక్రిష్ణ కుమారుడు విక్కీ ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. కొండగట్టు గుట్టపైకి వెళ్లే దారి కావడంతో అటు వైపు వచ్చిన మహిళ బాలుడిని లాక్కొని వేగంగా వెలుతూ అపహరణకు ప్రయత్నించింది. గమనించిన స్థానికులు మహిళను పట్టుకున్నారు. బాబును కుటుంబ సభ్యులకు అప్పగించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మహిళను మల్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించగా విచారణ జరుపుతున్నట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు. అయితే ఆ మహిళ తీరును బట్టి చిన్నారులను ఎత్తుకెళ్లే ముఠాగా స్థానికులు అనుమానిస్తున్నారు. సదరు మహిళ బుధవారం మరికొందరు మహిళలతో కొండగట్టుకు వచ్చినట్లు చెబుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి



దాసరి చరణ్(ఫైల్)

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11: కరీంనగర్‌లోని కమాన్ నుంచి హౌజింగ్ బోర్డు కాలనీకి వెళ్లే మార్గంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన స్తంభాన్ని ఢీకొట్టడంతో బీటెక్ విద్యార్థి దాసరి చరణ్(21) దుర్మరణం చెందాడు. మారుతీనగర్‌కు చెందిన చరణ్ గచ్చిబౌలిలోని ఒక ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు సెలవుల కారణంగా వారం కిందట కరీంనగర్‌కు వచ్చాడు. మంగళవారం అర్ధరాత్రి చరణ్ స్నేహితుడు ప్రదీప్ ఫోన్ చేసి తనను బస్టాండ్‌లో దించాలని కోరగా చరణ్ తన ద్విచక్ర వాహనంపై దింపాడు. తిరిగి కమాన్ నుంచి మారుతీనగర్‌లోని ఇంటికి బైక్‌పై అతివేగంగా వస్తుండగా భారత్ పెట్రోల్‌బంక్ వద్ద బైక్ అదుపుతప్పి సిమెంట్ పోల్‌ను ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు పరీక్షించి మృతి చెందాడని వెల్లడించారు. తన కొడుకు అతివేగంగా బైక్ నడపటంతో అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడని మృతుడి తండ్రి శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు.

సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థికి పాముకాటు

సుల్తానాబాద్, సెప్టెంబరు 11: సుల్తానాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బీ మన్విత్ అనే విద్యార్థిని బుధవారం పాము కాటేసింది. తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మన్విత్ గురుకుల హాస్టల్‌లో ఉంటూ 6వ తరగతి చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం భోజన సమయంలో మూత్ర విసర్జనకు వెళ్లగా విద్యార్థి మన్విత్‌ను పాము కాటువేసింది. విద్యార్థులు కేకలు వేయడంతో హాస్టల్ సిబ్బంది మన్విత్‌ను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సిబ్బంది పేర్కొన్నారు.

పంట చేలల్లోకి భారీగా వరద నీరు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు 11: ఇటీవల కురుసిన భారీ వర్షాలకు వాగులు, చెరువులు, కుంటలు, అలుగులు పారుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి గోదావరి నదికి నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా నీటిని వరద కాలువలోకి వదలడంతో ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు మండలంలోని ఆత్మనగర్ గ్రామ పెద్ద తండా సమీపంలోని వరి పంట చేలల్లోకి భారీగా చేరింది. దీంతో కొన్ని పంట పొలాలు చెరువులను తలపించేలా మారాయి. ప్రధాన ప్రాజెక్టు ఎస్సారెస్పీలోకి పూర్తి స్థాయిలో నీరు చేరుకుంది. దీంతో అధికారులు 19వేల క్యూ సెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మండలంలోని మాన్వార్ వాగు ఇప్పటికే ఉధృతంగా ప్రవహిస్తోంది. మాన్వార్ వాగులోకి వరద కాలువ చేరి మరింత ప్రవహం పెరిగి నీరంతా వెనకకు రావడంతో ఆత్మనగర్ పెద్దతండా వద్ద జరుపుల పవన్‌నాయక్, శంకర్, రాజేశ్వర్‌లతో పాటు పలువురి రైతులకు చెందిన సుమారు 25 ఎకరాలకు పైగా వరి పంట నీట మునిగాయి. ఇలాగే వరద కాలువ ప్రవాహం కొనసాగితే మరిన్ని పంట పొలాలు నీట మునిగే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. నీట మునిగి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సాయం అందించాలని కోరుతున్నారు.



ఆత్మనగర్‌లోని వరద కాలువ నీటితో మునిగిన పంట పొలాలు

భార్యకాపురానికి రావడంలేదని ఆత్మహత్య

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 11: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన చిలుకరవి (43) అనే వ్యక్తి తన భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపం చెంది బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మూడు నెలల క్రితం రవిని వదిలి అతడి భార్య గౌతమి ఇంటినుంచి వెళ్లిపోయింది. దీంతో రవి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో రవి జీవితంపై విరక్తి చెంది తన ఇంటిముందు ఉన్న రేకుల షెడ్డులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు రవి తల్లి అమృత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆదివాసీలపై అన్యాయంగా కేసులు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11: ఆదివాసీలపై పోలీసులు అన్యాయంగా కేసులు పెట్టారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్ అన్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఇటీవల జరిగిన గొడవల్లో అరెస్టు అయిన 10 మందిని కరీంనగర్ జిల్లా జైలులో ఉంచారు. వారితో కుటుంబ సభ్యులు, హైకోర్టు న్యాయవాదులు, బీజేపీ నాయకులు కరీంనగర్ జైలులో బుధవారం ములాఖత్ అయ్యారు. అనంతరం ఆదివాసీలతో కలిసి బీజేపీ నాయకులు కరీంనగర్ జైలు బయట మీడియాతో మాట్లాడారు. గత నెల 31న ఆదివాసీ మహిళ తన సోదరునికి రాఖీ కట్టి ఇంటికి వస్తుండగా ఓ వ్యక్తి లైంగిక దాడికి యత్నించి తీవ్రంగా కొట్టాడన్నారు. ఈ ఘటనను ప్రమాదంగా చిత్రీకరించి నిందితుడు పారిపోయాడని, ఆ తరువాత మహిళ తనకు జరిగిన అన్యాయాన్ని బంధువులకు తెలిపిందన్నారు. నిందితుడు గతంలో ఓ గిరిజన మహిళ భర్తను హత్య చేసి ఆమెను లోబర్చుకున్నాడన్నారు. అదే వ్యక్తి మళ్లీ ఇప్పుడు అఘాయిత్యానికి పాల్పడటంతో గొడవలు చెలరేగాయన్నారు. 10 మంది ఆదివాసీలను అన్యాయంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారన్నారు. జైలులో వారితో మాట్లాడేందుకు వచ్చామని, వారికి బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు.



కరీంనగర్ జిల్లా జైలు ఎదుట మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

దినసరి కూలీ అదృశ్యం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 11: ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్‌కు చెందిన దినసరి కూలీ ఉత్తర్ల రాజేందర్ అదృశ్యమయ్యాడని, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని రాజేందర్ భార్య రేణుక బుధవారం తెలిపింది. గ్రామంలోని రాజేందర్ నిత్యం కూలీ పనుల కోసం చీర్లవంచ గ్రామానికి వెళ్లి వచ్చేవాడని పేర్కొంది. మూడు నెలల కిందట ఇంటి నుంచి కూలీ పనులకు వెళ్లిన తన భర్త రాజేందర్ ఇంటికి తిరిగి రాలేదని చెప్పింది. చుట్టుపక్కల, బంధువుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకుండా పోయిందని పేర్కొంది.

మూడు నెలలుగా వెతికినా ఆచూకీ లభించలేదని వాపోయింది. గతంలోనూ పలుమార్లు అదృశ్యమై తిరిగి ఇంటికి వచ్చాడని తెలిపింది. తన భర్త అదృశ్యంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశానని రేణుక పేర్కొంది.

తృటిలో తప్పిన ప్రమాదం



అర్కండ్ల వాగుపై నీటి ప్రవాహంలో ప్రమాదకరంగా నిలిచిన కారు

శంకరపట్నం, సెప్టెంబరు 11: మండలంలోని అర్కండ్ల బ్రిడ్జిపై కారు అదుపు తప్పి బ్రిడ్జి కిందకి దూసుకెళ్తుండగా డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. కారు అర్కండ్ల లోలెవల్ బ్రిడ్జిపై నుంచి వెళ్తుండగా నీటి ప్రవాహానికి బ్రిడ్జి కిందకి దూసుకెళ్లింది. దీంతో డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బ్రేక్ వేయడంతో ముందు టైరు బ్రిడ్జి కిందకి జారి కారు ముందు భాగం బ్రిడ్జికి తగిలి అక్కడే ఆగడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో కారులో ఉన్న వారు ఊపిరి పీల్చుకున్నారు.

మల్లన్న సన్నిధిలో సినీ నటుడు శివారెడ్డి పూజలు



మల్లన్నకు పూజలు నిర్వహిస్తున్న శివారెడ్డి

ఓదెల, సెప్టెంబరు 11 : ఓదెల మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి సన్నిధిలో సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి పూజలు నిర్వహించారు. బుధవారం శివారెడ్డితో పాటు బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ ప్రదీప్‌కుమార్, ఎన్నారై దుర్గ ప్రసాద్, ప్రముఖ ఆర్టిస్ట్ భాస్కర్, వాసు, కేఎస్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో సుధాకర్, సిబ్బంది వారిని సన్మానించారు.

తెలంగాణ సాయుధ పోరాట అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

భగత్‌నగర్, సెప్టెంబరు 11: తెలంగాణ సాయుధ పోరాట అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు జె వెంకటేశ్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని ముకుందలాల్‌మిశ్రా భవన్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. 13న తెలంగాణ చౌక్ నుంచి అనభేరి ప్రభాకర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ, 15న జిల్లా సదస్సు, 17న గ్రామాల్లో సెమినార్లు, సభలు నిర్వహించాలన్నారు. దేశ సంపదను బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అమ్మివేస్తోందన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాల మూలంగా నష్టాన్ని జాతీయ విపత్తుగా పరిగణించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి, సత్యం, బీమా సాహెబ్, సంపత్, అశోక్, డినరేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 11: మండలంలోని వేములకుర్తి గ్రామ శివారులోని కీర్తన, శ్రీ కీర్తన పౌల్ట్రీ ఫాంలలో అక్రమంగా నిల్వ ఉంచిన 108 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు దాడులు చేసి బుధవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ శివారులోని రెండు పౌల్ట్రీ ఫాంలలో రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు వచ్చిన పక్కా సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్‌తో కలిసి దాడులు నిర్వహించామన్నారు. అక్రమంగా నిల్వ ఉన్న 108 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు. బియ్యం తరలిస్తున్న టాటా మ్యాజిక్ వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన పౌల్ట్రీ ఫాం యాజమానులు గుజ్జే గంగాధర్, అంకతి రాజలింగం, ఆటో యాజమానులు కొండపల్లి కాంచెట్టి, సద్దుల సతీష్‌పై తో పాటు పరారీలో ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

● మెట్‌పల్లిలో 20 క్వింటాళ్ల బియ్యం సీజ్

మెట్‌పల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఆటోను పట్టుకుని 20 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మెట్‌పల్లి మండలం వెంపేట గ్రామం నుంచి ఆర్మూర్‌కు అక్రమంగా బియ్యం తరలిస్తుండగా పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఒకరిపై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

●తంగళ్లపల్లి: మండలంలోని అంకుసాపూర్‌లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రూరల్ సీఐ మొగిలి తెలిపారు. మంగళవారం రాత్రి అంకుసాపూర్‌లో బియ్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు ఎస్సై సుధాకర్ దాడులు నిర్వహించారని, వ్యాన్‌లో పది క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నారని తెలిపారు. బియ్యం తరలిస్తున్న తంగళ్లపల్లికి చెందిన సరుగు బాలయ్య, కొనుగోలు చేస్తున్న జిల్లెల్ల గ్రామానికి చెందిన పాండుపై కేసు నమోదు చేశామన్నారు.



వేములకుర్తిలో ఫౌల్ట్రీ ఫాంలో బియ్యం పట్టుకున్న సిఐ నిరంజన్‌రెడ్డి

● వీణవంక: మండలంలోని శ్రీరాములపేటలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నారు. శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామనికి చెందిన అంగిడి సుధాకర్, లోకిని శ్రీనివాస్‌లు గ్రామాల్లో తిరుగుతూ 12 రూపాయల చొప్పున కొని ఇతర ప్రాంతాల్లో 17 రూపాయలకు అమ్ముతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

కొడుకులు చేరదీయడం లేదని ఠాణాకు చేరుకున్న వృద్ధురాలు

ఇల్లందకుంట, సెప్టెంబరు 11: కుమారులు కూడు పెట్టడం లేదంటూ ఓ తల్లి ఠాణాకు చేరుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన ఉడుత కొమురమ్మకు ఐదుగురు కుమారులు, ఒక కూతురు ఉంది. భర్త సింగరేణి ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన తర్వాత మృతి చెందాడు. కొమురమ్మ సొంత గ్రామమైన పర్లపల్లిలో ఉంటుంది. ఐదుగురు కొడుకులకు గాను ఇద్దరు సింగరేణి ఉద్యోగం చేస్తుండగా, ఒకరు చనిపోయారు. మరో ఇద్దరిలో ఒకరు ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఉండగా, మరొక అతను జమ్మికుంటలో ఉంటున్నాడు. కొమురమ్మ బుధవారం సిరిసేడులో ఉంటున్న సదయ్య అనే కుమారుడి వద్దకు చేరుకోగా కోడళ్లు రావద్దంటూ వెళ్లగొట్టారు. దీంతో ఆమె ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌కు చేరుకోగా అక్కడ ఉన్న సిబ్బంది కొడుకుకు ఫోన్‌చేసి పిలిపించారు.

సదయ్య ఠాణాకు చేరుకొని సిబ్బందితో మాట్లాడుతూ నేను ఒక్కడినే కాదు ఇంక ముగ్గురు ఉన్నారు. వారు కూడా రావాలని సమాధానం ఇచ్చాడు. ఎస్ఐ రాజకుమార్ వెంటనే కోడళ్లతో మాట్లాడి మీ అత్తమ్మ కొమురమ్మ మీ ఇంటికి వస్తుంది. ఆమెను సాకాలని మిగతా కొడుకులను పిలిపించి మాట్లాడుతానని చెప్పి సిరిసేడులో ఉంటున్న కొడుకు వద్దకు పంపించారు.



పోలీస్‌స్టేషన్‌లో వృద్ధురాలు కొమురమ్మ

భూషణ్‌రావుపేటలో రైతు ఆత్మహత్యాయత్నం

● రుణమాఫీ కాకపోవడంతోనేనని బీఆర్ఎస్ ఆరోపణ



చికిత్స పొందుతున్న రైతును పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జగిత్యాల/కథలాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం భూషణ్‌రావుపేట గ్రామానికి ఏనుగు సాగర్‌రెడ్డి (46) అనే రైతు బుధవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న సాగర్‌రెడ్డిని కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం కథలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాగర్‌రెడ్డి ఆరోగ్యం విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. రైతు రుణమాఫీ కాకపోవడంతోనే సాగర్‌రెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. చికిత్స పొందుతున్న సాగర్‌రెడ్డిని బీఆర్ఎస్‌కు చెందిన జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ తదితరులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ మాట్లాడుతూ గత నెల 20న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కథలాపూర్‌లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న సాగర్‌రెడ్డి తనకు రుణమాఫీ కాలేదని ఆవేదన చెందుతూ పురుగుల మందు తాగే ప్రయత్నం చేశాడని వివరించారు. అప్పుడు తాము అడ్డుకున్నామని తెలిపారు. ఇప్పుడు రుణమాఫీ కాలేదని, తనకు అప్పులు మిగిలాయన్న బాధతో రైతు సాగర్‌రెడ్డి ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. రుణమాఫీ జరగకున్నా కనీసం ఆసుపత్రిలో సరియైన వైద్యం సైతం రైతుకు అందించే పరిస్థితి లేదని విమర్శించారు.

కాంగ్రెస్ పాలనలో రైతుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అబద్ధపు పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన నడుస్తోందని విమర్శించారు. రుణ మాఫీ జరిగిందని సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సాగర్‌రెడ్డి ఆత్మహత్యాయత్నం సంఘటనపై ఏమీ సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఒల్లం మల్లేశం, నాయకులు దయ్యాల మల్లారెడ్డి, పడిగెల గంగారెడ్డి, హరీశ్, ప్రణయ్, నీలి ప్రతాప్, మణికంఠ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని విమర్శిస్తే సహించం

-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్లపు రమేశ్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 11: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌కు లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. దళితుడిని సీఎం చేస్తామని మాట తప్పి కేసీఆర్ సీఎం అయ్యారన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసిందని, అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారన్నారు. ప్రత్యేక రాష్ట్రానికి పార్లమెంట్ ఉభయ సభల్లో బీజేపీ మద్దతునిచ్చిందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అక్రమాలను, కుంభకోణాలను కేంద్ర మంత్రి తప్పుబట్టారన్నారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని రమేశ్ సూచించారు.

జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు మీస బీరయ్య మృతి



కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 11: జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ మీస రమాదేవి భర్త మీస బీరయ్య గుండెపోటుతో మృతిచెందారు. ఆయన ఆకస్మిక మృతి చెందడం పట్ల కురుమ సంఘం నాయకులు ఎల్కపల్లి లచ్చన్న, కర్రె రాజు, కర్రె అనిల్, పబ్బాల వీరయ్య, చిగుర్ల శ్రీను, పోలె శ్రీను, నాయకులు వీరగోని శ్రీనివాస్‌గౌడ్, కోడూరి రవీందర్‌గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు.

పలువురి సంతాపం

భగత్‌నగర్, సెప్టెంబరు 11: కురుమ సంఘం నాయకుడు బీరయ్య మృతి పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

● కరీంనగర్ అర్బన్: కరీంనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మీస బీరయ్య మృతికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

'మేయర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం'

సుభాష్‌నగర్, సెప్టెంబరు 11: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై మేయర్ సునీల్‌రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కార్పొరేటర్ గంట కళ్యాణి అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ మంత్రి అయిన తరువాత ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారా, నగరం అభివృద్ధిపై ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ మంత్రిగా రాష్ట్రంలో ఎక్కడైనా సమీక్ష చేసే అధికారం ఉంటుందని, మేయర్‌కు ఈ విషయం తెలియదా అని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు గంట శ్రీనివాస్, కాశెట్టి లావణ్య, ఆకుల నర్మద, నేతికుంట యాదయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య, మాచర్ల ప్రసాద్, కాశెట్టి శ్రీనివాస్, ఆకుల నర్సయ్య, పొన్నం సత్యం తదితరులు పాల్గొన్నారు.

● కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు11: మేయర్ అవినీతిపై ఆయన పార్టీ కార్పొరేటర్లు తిరుగాబాటు చేసి ఇతర పార్టీలో చేరారని, ఆ పార్టీ నాయకులు స్మార్ట్‌సిటీ పనుల అవినీతిపై ఫిర్యాదు చేశారని కరీంనగర్ కోపరేటివ్ బ్యాంక్ అసోసియేట్ అధ్యక్షులు గడ్డం విలాస్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేయర్ సునీల్‌రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్థాయి కాదన్నారు.

రాష్ట్ర స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలి

భగత్‌నగర్, సెప్టెంబరు 11: యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి అన్నారు. బుధవారం నగరంలోని అపూర్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలన్నారు.

విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించాల్సిన విధానాల పట్ల చర్చించనున్నట్లు తెలిపారు. ఈసమావేశాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాం, ఎన్ఐటీ ప్రొఫెసర్ రమ, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, సామాజికవేత్తలు, ప్రజా సంఘ, ఉద్యమనాయకులు ఈసమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోత్ రాజేశ్ నాయక్, జిలాల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పుల రాహుల్, సంద గణేష్, నాయకులు నీలిమ, మయూరి, అక్షయ, అఖిల, ఉమామహేశ్వర్, సిద్ధు, సాహిత్, తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ ఇండస్ట్రీతో వాయు, జల కాలుష్యం ఉండదు

-కరీంనగర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 11: డెయిరీ ఇండస్ట్రీ నుంచి ఎలాంటి వాయు, జల కాలుష్యాలు జరగవని, దీనితో ఎలాంటి చర్మవ్యాధులు, శ్వాసకోస వ్యాధులు రావని కరీంనగర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు వారి లబ్ధి కోసం డెయిరీపై చేస్తున్న దుష్ప్రచారాలను నగర ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. లక్ష పాడి రైతుల కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తూ, వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా కరీంనగర్ డెయిరీ పనిచేస్తుందని అన్నారు. కరీంనగర్ డెయిరీ కెమికల్ ఫ్యాక్టరీ కాదని, దీనిలో ఎలాంటి కెమికల్స్, రసాయనాలు వాడమని స్పష్టం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతులతో శాస్త్రీయంగా, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా పాలు, పాల పదార్థాల ప్రాసెసింగ్ చేస్తున్నామని చెప్పారు. బాయిలర్ చిమ్నీ నుండి బూడిద పైకి రాదని, బాయిలర్ కింది భాగంలో జమవుతుందని అన్నారు. బూడిద పొగ ద్వారా బయటకు వ్యాప్తిచెందడం అనేది అసత్య ప్రచారమని ఖండించారు. ప్రజలు దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కరీంనగర్ డెయిరీ ఎండీ శంకర్‌రెడ్డి కోరారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

హుజూరాబాద్, సెప్టెంబరు 11: తెలంగాణ రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కలు పరిష్కరించాలని బుధవారం వారికి లేఖ రాసినట్లు టీసీటీఎస్ జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు డీఏలు, ఐఆర్, పెండింగ్‌లో ఉన్నాయని, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బిల్లులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు.

గంగాధర వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే లక్ష్యం

గంగాధర, సెప్టెంబరు 11: వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని గంగాధర ఏఎంసీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత పేర్కొన్నారు. బుధవారం మార్కెట్ యార్డులో పాలకవర్గంతో నిర్వహించిన సాధారణ సమావేశంలో మాట్లాడారు. పాలకవర్గం, వ్యవసాయ కమిటీ అధికారుల సమన్వయంతో అభివృద్ధిలో ముందుకు వెళ్తానన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కరుణాకర్, డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

వీణవంక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

వీణవంక, సెప్టెంబర్ 11: వీణవంక పోలీస్‌స్టేషన్‌ను బుధవారం కరీంనగర్ పోలీ స్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో పెం డింగ్ కేసులపై సమీక్ష చేశా రు. కేసులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. విసిబుల్ పోలీసిం గ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సంద ర్శించాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలను బెదిరింపులకు గురిచేసే వారిపై రౌడీషీ ట్లు తెరవాలని అన్నారు. సైబర్‌నేరాలు, గంజాయి రవాణా , ఇసుక రవాణ, పీడీ ఎస్ బియ్యం పేకాట స్థావరాలను గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకో వాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తోట తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

జమ్మికుంట, సెప్టెంబర్ 11: మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని షీ టీమ్ అధికారిణి శ్రీలత, పట్టణ సీఐ వరంగంటి రవిలు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కాకతీయ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు షీ టీమ్‌పై అవగాహన కల్పించారు.

'కౌశిక్‌రెడ్డి నుంచే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలి'

ఇల్లందకుంట, సెప్టెంబరు 11: కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నుంచే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలని జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ బండి మల్లేష్ బుధవారం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 38 మంది ఇతర ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లాగా కొన్నందుకు ముందు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు గాజులు, చీరల సంస్కృతి హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

ఎస్ఐగా శిక్షణ పూర్తిచేసుకున్న రంగాపూర్ యువకుడు



శిక్షణ పూర్తి చేసుకున్న లక్ష్మణ్

హుజూరాబాద్‌రూరల్, సెప్టెంబర్ 11 : మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ ఎస్ఐగా బుధవారం హైద్రాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో ట్రైనింగ్ పూర్తి చేశారు. ట్రైనింగ్ పూర్తి కావడంతో లక్ష్మణ్‌కి అపాయింట్‌మెంట్ ఆర్డర్ కూడా ఇచ్చారు. వినాయక చవితి బందోబస్తు తర్వాత పోస్టింగ్ రానుంది. గతంలో కరీంనగర్, సిరిసిల్లలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన లక్ష్మణ్ కష్టపడి చదివి ఎస్ఐగా ఎంపికయ్యాడు. తల్లి అరుణ, బావ బూదరపు కుమారస్వామి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

యూనివర్సిటీలకు వీసీలను నియమించాలి



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి

గణేశ్‌నగర్, సెప్టెంబరు11: రాష్ట్రంలో పలు విశ్వ విద్యాలయాలకు వైస్ చాన్స్‌లర్లను నియమించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. వీసీలు లేకపోవడం వల్ల యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నాయని అన్నారు. బుధవారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యాశాఖ తనవద్దే ఉంచుకున్న సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వీసీల నియామకం చేపట్టకపోవడం అంటే ఉన్నత విద్యా రంగా అభివృద్ధి వెనక్కి తీసుకెళ్లడమేనని అన్నారు. రాష్ట్రంలోని 10యూనివర్సిటీలలో శాతవాహన యూనివర్సిటీ గత ప్రభుత్వంలో చాలా వెనుకబడిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే విద్యాశాఖపై సమీక్ష చేసి ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరారు. పేద విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. పలు బడ్జెట్ కళాశాల యాజమాన్యాలు సైతం సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు కట్టలేని పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారావు వెంకటేష్, మచ్చ రమేష్, నగర కార్యదర్శి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి, శ్రావణ్ పాల్గొన్నారు.

'బీజేపీ రిజర్వేషన్లు తొలగించే కుట్ర'

సుభాష్‌నగర్, సెప్టెంబరు 11: బీజేపీ రిజర్వేషన్లను తొలగించే కుట్ర చేస్తోందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఆరోపించారు. బుధవారం నగరంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న బీఎస్పీ అధినేత మాజీ ముఖ్యమంత్రి మాయావతి, చిరాగ్ పాశ్వాన్, మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, మాజీ ఎంపీ హర్షకుమార్ చిత్రపటాలకు సమితి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ నల్లాల కనకరాజు, రాష్ట్ర నాయకులు మేడి మహేశ్, మొగురం రమేశ్, మేడి అంజయ్య జిల్లా నాయకులు కాడే శంకర్, సాతల్ల సాగర్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో భవితకు భరోసా

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 11: విద్యార్థి దశలో ఎన్‌సీసీతో భవితకు భరోసా కలుగుతుందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమడోర్ వీఎం రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 9టి బెటాలియన్‌ను, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో గ్రూపు కమాండర్ సునీల్‌అబ్రహం, బెటాలియన్ కో కల్నల్, డేనియల్ లాట్టిమ్, ఏవో రాజేశ్వర్ జైస్వాల్ పాల్గొన్నారు.

డీజీపీకి సన్మానం

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 11: కరీంనగర్‌కు చెందిన కవి, రచయిత, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షుడు నాగుల సత్యంగౌడ్ బుధవారం హైదరాబాద్‌లో డీజీపీ జితేందర్‌ను సన్మానిం చారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మనపల్లి సుబ్రహ్మణ్యం, పలు సంస్థల అధ్యక్షుడు వేంకట రమణారావు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో మేయర్ పూజలు

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 11: నగరంలోని పలు వినాయక మండపాల్లో మేయర్ సునీల్‌రావు బుధవారం పూజలు చేసి అన్నదానాల్లో పాల్గొన్నారు. 33వ డివిజన్ గణేశ్ యూత్ క్లబ్ ఆధ్వ ర్యంలో, కాశ్మీరగడ్డ వినాయకుని వద్ద మేయర్ నిర్వాహకులతో కలసి పాల్గొన్నారు.

'సిరిసిల్ల నేత కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా'

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు11: కేంద్రమంత్రి బండి సంజయ్ సిరిసిల్ల చేనేత కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోవటం లేదని కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రులకు ఉత్తుత్తి వినతి పత్రాలతో కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన నియోజకవర్గం వారణాసిలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిఫ్ట్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ 10 కోట్లతో ఏర్పాటు చేయించుకున్నారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ 10 కోట్లతో సిరిసిల్లలో మరో నిఫ్ట్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిరిసిల్లకు మంజూరైన మెగా క్లస్టర్ వరంగల్‌కు తరలిపోతే బండి సంజయ్ ఏమిచేశారని ప్రశ్నించారు. దీనిపై ప్రజలకు సమాధానం ఇవ్వాలన్నారు. సిరిసిల్ల నేత కార్మికుల సంక్షేమం కోసం టెక్స్‌టైల్‌పై సమీక్ష చేయలేదన్నారు.

వంద శాతం సబ్సిడీతో పశువుల షెడ్లు

-పెంపకందారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



కరీంనగర్ మండలంలో యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఏపీవో

కరీంనగర్ రూరల్ , సెప్టెంబరు 11: పల్లెల్లో ఇంటి ఆవరణలో పశువులు, మేకల పాకలు, కోళ్ల ఫారాలు లేక ఇబ్బంది పడుతున్న వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉపాధి హామీ పథకం ద్వారా వంద శాతం సబ్సిడీతో పశువుల పాకలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. కరీంనగర్ మండలంలో ఇప్పటికే నాలుగు యూనిట్లు మంజూరయ్యాయి. ఒక్కో యూనిట్‌క 71,850 రూపాయలను మంజూరు చేసింది. మండలంలోని నగునూర్, ఎలబోతారం గ్రామాల్లో ఇటీవల పనులను ప్రారంభించారు. మండలంలో అర్హులైన వారందరు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం నాలుగు పశువులు, 20 గుంటలు భూమి ఉండాలి. గొర్రెలు, మేకల షెడ్లకు కనీసం 10మేకలు, గొర్రెలు ఉండి వ్యవసాయ భూమి లేకున్న మంజూరు చేస్తారు. పశు వైద్య అధికారి ధ్రువీకరించాలి. జాబ్ కార్డు కలిగి ఉండాలి. 25 కోళ్లు ఉంటే అంచనా విలువ 27 వేలు, వంద కోళ్లు ఉంటే 75 వేలు, పశువులు, గొర్రెలు, మేకల షెడ్లకు లక్ష రూపాయల వరకు నిధులను మంజూరు చేస్తారు. ఆసక్తి ఉన్న రైతులు గ్రామ పరిధిలోని ఎఫ్ఏలు, గ్రామ కార్యదర్శులు, ఈజీఎస్ టీఏలను, ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు.

సద్వినియోగం చేసుకోవాలి
-ఉపాధిహామీ ఏపీవో శోభారాణి

గ్రామాల్లో పశువులు పెంపకం చేసుకునే వారికి కేంద్ర ప్రభుత్వం వంద శాతం నిధులతో షెడ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తుంది. మండలంలో నాలుగు యూనిట్లు మంజూరయ్యాయి. పశు పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

'అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు'

కరీంనగర్ టౌన్/గణేశ్‌నగర్, సెప్టెంబరు 11: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)రాష్ట్ర నాయకుడు అజయ్ అన్నారు. బుధవారం నగరంలోని ఏబీవీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్, జిల్లా కన్వీనర్ పూసల సాయి విష్ణు, నగర కార్యదర్శి బామండ్ల నందులను అర్ధరాత్రి జైలుకు పంపించారని ఆయన ఈసందర్భంగా ఆరోపించారు.

● భగత్‌నగర్: శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలని చేపట్టిన ధర్నాలో ఏబీవీపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు నమోదు చేశారని బీజేపీ సీనియర్ నాయకులు కొట్టె మురళీకృష్ణ అన్నారు. విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తున్న ఏబీవీపీ విద్యార్థి నాయకులపై కుట్రపూరితంగా పదికిపైగా అక్రమ కేసులు నమోదు చేశారన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఏసీపీ మాధవి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు11: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యాంటీ నార్కోటిక్ టీం ఏసీపీ వి.మాధవి పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం-అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ మత్తుపదార్థాలకు నియంత్రణ కోసం హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించుకోలన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్, నాగ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.అర్జున్, వి రాజేశం, ఎలిజబెత్‌రాణి, పడాల తిరుపతి, రాపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



మాట్లాడుతున్న కమిషనర్ అయాజ్

జమ్మికుంట, సెప్టెంబర్ 11: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు పరిసరాల పరిశుభ్రత, సింగల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల నీరు నిల్వ ఉండి దోమలు తయారు అవుతు న్నాయన్నారు. మహిళలు తమ ఇంటి పరిసరాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. అదే విధంగా వార్డులకు వచ్చే చెత్త బండ్లకు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. కూరగాయలు, ఇతర సామగ్రి కొనుగోలు చేసే సమయంలో ప్లాస్టిక్ కవర్లు కాకుండా జూట్ బ్యాగులు, బట్ట సంచులు ఉపయోగించే విధంగా మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, సిఎల్ఆర్పీ మంజుల, ఆర్పీలు దేవేంద్ర, కె రజిత, మల్లీశ్వరి పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలి

మానకొండూర్, సెప్టెంబరు 11: గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకునేందుకు ప్రజలు సహకరించాలని మానకొండూర్ ఇంచార్జి సీఐ కె. స్వామి కోరారు. మండలంలోని సుప్రీం ఫంక్షన్‌హాల్‌లో బుధవారం గణేష్ మండపాల నిర్వాహకులు, ముస్లీం మతపెద్దలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండపాల నిర్వాహకులు డిజేలు ఉపయోగించవద్దన్నారు. విద్యుత్ తీగలతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని నిర్వాహకులు అధికారులు సూచించిన నిబంధనలు పాటించాలని అన్నారు.

● రామడుగు: వినాయక నిమజ్జన వేడుకలను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ వి. శేఖర్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

● గంగాధర: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ జి నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం గంగాధర మండలంలోని గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీల సభ్యులతో పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. నిమజ్జన సమయంలో రోడ్డు వెంట విద్యుత్ తీగలను గమణించాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించవద్దన్నారు. సరైన సమయంలో నిమజ్జనం చేయాలని నిర్వాహకులకు సూచించారు.

ఇన్నోవేషన్స్‌పై దృష్టిపెట్టాలి

హుజూరాబాద్‌రూరల్, సెప్టెంబర్ 11: విద్యార్థులు తాము చదువుకున్న సాంకేతిక విజ్ఞానంను సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా కొత్త ఇన్నోవేషన్స్‌పై దృష్టి పెట్టాలని కిట్స్ కళాశాల డైరెక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇన్నోవేషన్ సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విజ్ఞానం ప్రజలకు ఉపయోగపడేలా స్టార్టప్ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, డీఆన్ఆర్అండ్‌డీ, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ప్రవీన్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు

జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 11: జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలాదేవి ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. దేశంలో ఉన్న అత్యధిక రాజకీయ పార్టీలు కొంత మంది వ్యక్తుల మీద ఆధారపడి ముందుకు వెళ్తాయని, బీజేపీ అలా కాదని కార్యకర్తల పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, కైలాసకోటి గణేష్, కొలగాని రాజు, మోతే స్వామి, అప్పం మధు, ఇటుకల స్వరూప, కొమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

● హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని కందుగుల గ్రామంలో మండల బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అసెంబ్లీ ఇంచార్జి చెన్నమధువని నరసింహరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, సీనియర్ నాయకులు రావుల భాస్కర్‌రెడ్డి, కేసిరెడ్డి విజేందర్‌రెడ్డి, నర్ర శ్రీనివాస్‌రెడ్డి, పారుపల్లి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

● గన్నేరువరం: సభ్యత్వ నమోదులో జిల్లాలో గన్నేరువరం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి అన్నారు. మండల కేంద్రంలో మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపి నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శంకర్, రాజు, పర్శరాం పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టిన అధికారులు



డ్రైనేజీని శుభ్రం చేపిస్తున్న జీపీ సిబ్బంది

గన్నేరువరం, సెప్టెంబర్ 11: మండల కేంద్రంలో తన ఇంటిముందు డ్రైనేజీలో పేరుకపోయిన మురుగు నీరు తొలగించకుంటే గ్రామపంచాయతీలో నివాసం ఉంటానని రామంచ దేవవ్వ ఆందోళన చేపట్టిన విషయంపై అధికారులు స్పందించారు. బుధవారం గ్రామపంచాయతీ సిబ్బంది జేసీబీ సహాయంతో డ్రైనేజీ శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించారు. మురుగు నీరు వెళ్లిపోవడంతో దేవవ్వ అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కారోబర్ మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చీకటివాని కుంటను పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ

శంకరపట్నం, సెప్టెంబరు 11: శంకరపట్నం మండలంలోని మెట్‌పల్లి చీకటివాని కుంటను బుధవారం ఇరిగేషన్ ఈఈ నాగభూషణం పరిశీలించారు. చీకటివాని కుంట ఆక్రమణకు గురైందని వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

త్వరలో సర్వే నిర్వహించి కుంట హద్దులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారి వెంట డీఈ కవిత, జేఈ రమేష్, రైతులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, సెప్టెంబరు 11: నగరంలో చెట్ల కొమ్మలు తొలగింపులో భాగంగా గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, ఏడిఈ, సాయినేని నరేందర్ తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు రాజాటాకీస్ ప్రాంతం, డాక్టర్ భూమ్ రెడ్డి ఆసుపత్రి ప్రాంతం, సివిల్ హాస్పిటల్ వెనుక వైపు మంచిర్యాల్ రోడ్డు, చైతన్యపురి భాగం, జ్యోతినగర్ బిజెపి పార్టీ కార్యాలయం ప్రాంతం, కెమిస్ట్ భవన్, ప్రాంతం జ్యోతినగర్ వెంకటేశ్వర ఆలయ ప్రాంతం , వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

కరీంనగర్ రూరల్, సెప్టెంబరు 11: పాఠశాల క్రీడా సమాఖ్య కరీంనగర్ రూరల్ మండల స్థాయి ఆటల పోటీలను గురువారం నుంచి నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి మధుసూధన్ బుధవారం తెలిపారు. ఇటీవల వర్షాల కారణంగా 10 నుంచి నిర్వహించవలసిన క్రీడా పోటీలను వాయిదా వేశామన్నారు. తిరిగి రేపటి నుంచి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేడు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అంశాలలో అండర్-17 బాలికలకు, అలాగే 13న బాలురకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో ఉదయం 10గంటల వరకు మండలం లోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ క్రీడాకారులను మండల క్రీడల నిర్వహణ కార్యదర్శి రమేష్‌కు రిపోర్టు చేయాలని తెలిపారు. కాగా అథ్లెటిక్స్ నిర్వహించు తేదీలను తర్వాత తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆలయాల హుండీల లెక్కింపు

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 11: నగరంలోని జెడ్‌పి క్వార్టర్స్ ఆవరణలోని వేంకటేశ్వర, అయ్యప్ప, శివ, ఆంజనేయస్వామి ఆలయాల హుండీలను ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ పాము సత్యనారాయణ పర్య వేక్షణలో బుధవారం లెక్కించారు. కాగా 3,38,413 రూపాయల ఆదా యం వచ్చినట్లు ఈఓ కొన్న కాంతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృపాకర్, ఉప్పుల శ్రీనివాస్, అర్చకులు చాణక్య శ్రీనివాసశర్మ, గోపాలకృష్ణశర్మ, గోవిందపతి శ్రీవారి సేవా సమితి కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా పలు అమ్మకాలకు సంబంధించి టెండర్లను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు.

పోషణ మాసోత్సవాలు

భగత్‌నగర్, సెప్టెంబరు11: కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్‌నగర్-2 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా తల్లుల సమా వేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సరస్వతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, టీచర్ వెంకటలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి పొన్నంను విమర్శించే స్థాయి సునీల్‌రావుకు లేదు'

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 11: మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్థాయి మేయర్ సునీల్‌రావుకు లేదని డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులుగౌడ్ అన్నారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేయర్ సునీల్‌రావు మంత్రిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సునీల్‌రావుకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలు కనిపించడంలేదన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు చేసిన సునీల్‌రావును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. సునీల్‌రావు గడిచిన 8 ఏళ్లలో నగరంలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన బిడ్డగా, మంత్రిగా నిరంతరం జిల్లా అభివృద్ధి కోసం పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారన్నారు. దమ్ముంటే నగర అభివృద్ధిపై, స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. సమావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి బాబు, సర్దార్ దన్నసింగ్, వంగల విద్యాసాగర్, నూనె గోపాల్‌రెడ్డి, నెల్లి నరేష్, పొరాండ్ల రమేష్, రాజ్ కుమార్, శ్రీరాముల రమేష్, పొతుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

● సంక్షిప్త సమాచారం..

● హుజూరాబాద్: కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టడాన్ని హర్షిస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం రజక కులస్థులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కె శ్రీనివాస్, కె శంకర్, ఎన్ బాల రాజు, జి వెంకటేశ్వర్లు, ఎన్ రాజు పాల్గొన్నారు.

● హుజూరాబాద్: ఆర్టీసీ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి కార్మికుల సమస్యలపై మాట్లాడకపోవడం శోచనీయమని ఎం రవీందర్, డి ప్రభాకర్‌లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

● శంకరపట్నం: వరిలో ఆశించే చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వెంకటేష్ అన్నారు. బుధవారం మండలంలోని కాచాపూర్, కల్వలలో పొలాలను పరిశీలించారు.

-శంకరపట్నం మండలంలోని కేశవపట్నంకు చెందిన మహబూబ్‌పాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని స్నేహితులు ఆ కుటుంబానికి రూ.28వేలు, క్వింటాల్ బియ్యం అందించారు. మరో స్నేహితుడైన షాబీర్ పాషా మాతృమూర్తి మృతి చెందగా, ఆ కుటుంబాన్ని స్నేహితులు పరామర్శించి రూ. 5వేలతో పాటు 50కేజీల బియ్యాన్ని అందించారు.

● శంకరపట్నం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భాస్కర్ వివిధ పార్టీల రాజకీయ నాయకులతో బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే సరిచేసుకోవాలని తహసీల్దార్ వారికి సూచించారు.

● సైదాపూర్: మండల కేంద్రంలోని మొలంగూర్ రోడ్డులో మిడ్‌మానేరు కెనాల్ బ్రిడ్జి వద్ద మట్టి కుంగి గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. గ్రహించిన ఎస్సై తిరుపతి సిబ్బందితో కలిసి పూడ్చి వేశారు. రోడ్డుపై గుంతను పూడ్చిన ఎస్సై తిరుపతికి, పోలీసులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

● వీణవంక: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడలు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ఎంపీడీవో శ్రీధర్ ప్రారంభించారు.

● చొప్పదండి: పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద గణనాధులకు మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.

రామడుగు,సెప్టెంబర్ 11 : మండలంలోని లక్ష్మీపూర్ గుండి గ్రామాల మధ్య ఉన్న రోడ్ డ్యాం వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ మండల కార్యదర్శి గుడిసెల తిరుపతిగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

● గంగాధర : గ్రామీణ ప్రాంత ప్రజలకు బిసిఎం అందిస్తున్న ఉచిత కంటి సేవలు సద్వినియోగం చేసుకోవాలని నేత్ర వైద్యురాలు అనూషరెడ్డి అన్నారు. బుధవారం గంగాధర మండలం గట్టుబూత్కూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రామస్థులకు పరీక్షలు నిర్వహించారు.

● గంగాధర మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు గురువారం నుంచి జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి బాబు శ్రీనివాస్ తెలిపారు.

● రామడుగు: లక్ష్మీపూర్ గుండి గ్రామాల మధ్య ఉన్న రోడ్ డ్యాం వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ మండల కార్యదర్శి గుడిసెల తిరుపతిగౌడ్ కోరారు.